ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.18.02.2025 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఆర్థిక వ్యవస్థకు సైబర్ క్రైమ్ కీలక ముప్పుగా మారిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

2. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి - కులగణనపై చిత్తశుద్ధి లేదని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు.

3. కులాల సర్వేపై , బీజేపీ - ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీల రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ ఆరోపించారు.

4. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో 430 మంది రైతులు బలవన్మరణాలకు పాల్పడ్డారని BRS కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు ఆరోపించారు.

**SHIELD**

ఆర్థిక వ్యవస్థకు సైబర్ క్రైమ్ కీలకమైన ముప్పుగా మారిందని, రాష్ట్రంలో సైబర్ సెక్యూరిటీ మిషన్‌కు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంద ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు . పెరుగుతున్న సైబర్ నేరాలకు వ్యతిరేకంగా డిజిటల్ ల్యాండ్ స్కేప్‌ను సురక్షితంగా ఉంచుకోవాల్సిన అవసరం ఉందని పునరుద్ఘాటించారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో ఈరోజు జరిగిన సైబర్ సెక్యూరిటీ కాన్‌క్లేవ్‌లోని మొదటి షీల్డ్ 2025లో ప్రసంగిస్తూ ... సైబర్-సెక్యూర్

బిజినెస్ హబ్‌గా రాష్ట్రం మారాలనే విజన్‌ను రేవంత్ రెడ్డి వివరించారు . డిజిటల్ నేరాలను ఎదుర్కోవడానికి పోలీసులు , విద్యాసంస్థలు, పరిశ్రమల మధ్య సరైన సహకారం ఉండాలని అన్నారు.

(సౌండ్‌బైట్-CM)

తప్పుడు ప్రచారాలు, ఆర్థిక వ్యవస్థను అస్థిరపరుస్తాయని , ప్రజల మనోభావాలను దెబ్బతీస్తాయని ముఖ్యమంత్రి అన్నారు. డిజిటల్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి, సైబర్ నిర్వహణకు ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. అంతకుముందు ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... రాష్ట్ర పోలీసులు 380 కోట్ల రూపాయల సైబర్ మోసాలను అడ్డుకున్నారని, గత ఏడాదిలో సైబర్ నేరగాళ్ల నుంచి 180 కోట్ల రూపాయలను స్వాధీనం చేసుకున్నారని తెలిపారు.

(సౌండ్‌బైట్-శ్రీధర్ బాబు)

షీల్డ్ 2025 సందర్భంగా , డిజిటల్ భద్రతను బలోపేతం చేసే లక్ష్యంతో ముఖ్యమంత్రి సైబర్ ఫ్యూజన్ సెంటర్‌ను ప్రారంభించారు.

**MSL**

**ETALA:**

రాష్ట్రంలో 14 నెలల పాలనలో కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలను మోసం చేయడమే గాకుండా ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ చేపట్టిన బీసీ కులగణనకు నిజాయితీ, చిత్తశుద్ధి లేదని అన్నారు. బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపితే కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుందన్నారు.

పిటిసి, ఖమ్మం

**ETALA:**

అంతకుముందు ఖమ్మం జిల్లాలో ఆటెల మాట్లాడుతూ... ఇటీవల రాష్ట్రంలో నిర్వహించిన కుల సర్వేలో వెనుకబడిన తరగతుల జనాభా ఎందుకు తగ్గిపోయిందో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. అన్ని రాష్ట్రాల్లో కుల సర్వేలు చేయడాన్ని బీజేపీ స్వాగతిస్తోందని అన్నారు. 2014 సర్వే ప్రకారం బీసీల జనాభా 1.88 కోట్లకు పైగా ఉందని , అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల సర్వే ప్రకారం బీసీ జనాభా 1.64 కోట్లుగా ఉందని చెప్పారు.

PTC/KMM

**షబ్బీర్:**

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన కులగణన ద్వారా ముస్లింలను కొత్తగా ఓబీసీ కేటగిరీలో చేర్చిందని ఆరోపిస్తూ బీజేపీ - ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీల రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ ఆరోపించారు. మతపరమైన విభేదాలు సృష్టించేందుకు, కాంగ్రెస్ ప్రభుత్వంపై ముస్లిమేతర ఓబీసీలను రెచ్చగొట్టేందుకు బీజేపీ నాయకులు వాస్తవాలను వక్రీకరిస్తున్నారని ఈరోజు గాంధీభవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ షబ్బీర్ అలీ... కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రాజ్యసభ ఎంపీ డాక్టర్ కె లక్ష్మణ్ చేస్తున్న వాదనలు వాస్తవం కాదని - కేంద్రం, బిజెపి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వాలు - ముస్లిం వర్గాలను ఓబిసిలుగా వర్గీకరించాయని ఆయన గుర్తు చేశారు. బీజేపీ నేతలు విభజన రాజకీయాలు చేస్తున్నారని, వెనుకబడిన వర్గాలను తప్పుదోవ పట్టించేందుకు ఉద్దేశపూర్వకంగా వాస్తవాలను వక్రీకరిస్తున్నారని.

PN

**RAMZAN:**

రానున్న రంజాన్ పండుగ కోసం ఏర్పాట్లు సజావుగా జరిగేలా చూడాలని హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. మార్చి 2 నుండి ప్రారంభమయ్యే రంజాన్ మాసానికి సంబంధించిన సన్నాహాలను డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రి ఈరోజు సమీక్షించారు. జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ... నగరం అంతటా పరిశుభ్రత కోసం అనేక చర్యలు తీసుకుంటున్నారని , మసీదులు, ఈద్గాల వద్ద ప్రత్యేక పారిశుధ్య బృందాలను నియమించారని తెలిపారు. వీధి లైట్లు , రహదారులకు మరమ్మతులు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. మెస్సా మసీదు , రాయల్ మసీదు , మీరాలం ఈద్గాలపై ప్రత్యేక దృష్టి సారిస్తారని, అన్ని పనులు ప్రాధాన్యతా ప్రాతిపదికన అమలు చేస్తామని తెలిపారు.

PN

**PM ఫసల్ బీమా:**

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ఏర్పాటై నేటితో తొమ్మిదేళ్లు పూర్తయ్యింది. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయిన రైతులకు ఆర్థిక సాయం అందించాలనే లక్ష్యంతో 2016లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ పథకాన్ని ప్రారంభించారు. వినూత్న వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహిస్తూ రైతుల ఆదాయాన్ని పెంచడంలో ఈ పథకం కీలక పాత్ర పోషించింది. 2025-26 వరకు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనను, వాతావరణ ఆధారిత పంటల బీమా పథకంగా కొనసాగించడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

NSD

**యూత్ కాన్ఫరెన్స్:**

నేషనల్ బయోడైవర్సిటీ యూత్ కాన్ఫరెన్స్ ఈనెల 20 నుంచి మూడు రోజుల పాటు హైదరాబాద్‌లో నిర్వహిస్తారు. జీవవైవిధ్య పరిరక్షణలో యువత భాగస్వాములు కావడానికి తెలంగాణ బయోడైవర్సిటీ బోర్డు ఈ సదస్సును నిర్వహిస్తోందని బోర్డ్ కార్యదర్శి కాళీచరణ్ ఎస్. ఖర్తాడే ఈరోజు హైదరాబాద్‌లో మీడియాకు తెలియజేశారు. దేశ వ్యాప్తంగా వివిధ

రంగాలకు చెందిన 80 మందికి పైగా యువత , ఈ జీవవైవిధ్య కార్యకలాపాల తో సంబంధమున్న ప్రముఖులతో పాటు పాల్గొంటారు.

(సౌండ్ బైట్)

చివరి రోజున రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు హైదరాబాద్ డిక్లరేషన్‌ను అందజేస్తారు.

MSL

**తారక రామారావు**

రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో 430 మంది రైతులు బలవన్మరణాలకు పాల్పడ్డారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు ఆరోపించారు. ఈరోజు రంగారెడ్డి జిల్లా ఆమన్ గల్‌లో జరిగిన రైతు మహా ధర్నాలో మాట్లాడుతూ తారక రామారావు... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తమ దిగ్గజం సోనియాగాంధీ రెండు జన్మదిన వేడుకలు జరుపుకున్నప్పటికీ, రైతులకు ఇచ్చిన 2 లక్షల రూపాయల పంట రుణమాఫీని నెరవేర్చడంలో విఫలమైందన్నారు. చేనేత రంగం కూడా తీవ్ర ఒత్తిడిలో ఉందని , రియల్ ఎస్టేట్ రంగం గందరగోళం తో రియల్టర్ల ఆత్మహత్యలకు దారి తీస్తోందని తారక రామారావు అన్నారు.

PTC/RR

**డంపింగ్ యార్డ్**

సంగారెడ్డి జిల్లా , గుమ్మడిదల మండలం ప్యారానగర్-నల్లవల్లి వద్ద జిహెచ్ఎంసి ఏర్పాటు చేయనున్న డంప్ యార్డ్ ఏర్పాటు చేయవద్దని కోరుతూ రైతు సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమాలు 14వ రోజుకు చేరాయి. నిరసనకు మద్దతుగా సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చుక్కా రాములు మాట్లాడు తూ... గత 14 రోజులగా రైతులు డంప్ యార్డ్ కు వ్యతిరేకంగా నిరసన చేపట్టిన ప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. హైకోర్టు ఆదేశాలు లెక్కచేయకుండా డంప్ యార్డు పనులు చేపడుతున్నారని , మరో వైపు ఎయిర్ ఫోర్స్

అకాడమీ ఉందని, ఈ డంప్ యార్డు తొలగించాలని జిల్లా కలెక్టర్ కు లేఖ రాసినప్పటికీ ప్రభుత్వం పనులు కొనసాగిస్తోందని ఆరోపించారు.

**పిటిసి, సంగారెడ్డి**

**బస్సులు:**

రానున్న మహా శివరాత్రి పండగ సందర్భంగా ఆర్టీసీ బస్సు సర్వీసు ఏర్పాట్ల పై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈరోజు హైదరాబాద్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా వేములవాడ, శ్రీశైలం, ఏడుపాయలు, కీసర, పాలకుర్తి ఆలయాలకు వెళ్లే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక బస్సులు నడపాలని మంత్రి ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.

PN

**సీఎం ఆహ్వానం**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో జరిగే మహా శివరాత్రి ఉత్సవంలో పాల్గొనాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆహ్వానించారు.

పిటిసి, రాజన్న సిరిసిల్ల

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 18th FEB, 2025**
**SDP:HR (Released at 16:33) PAGE NO: 01**

**SHIELD**: Chief Minister Revanth Reddy today said cybercrime poses a significant threat to the economy and citizens and added the government will give critical priority to cyber security mission in the State. He stressed the need to secure the digital landscape against rising cyber threats. Addressing the first SHIELD 2025, a Cyber Security Conclave at HICC in Hyderabad, he outlined the State's vision to become a cyber-secure business hub and said collaboration between police,

academia, and industry to combat digital threats will be effectively strengthened. **(Soundbyte-CM - Urdu and Telugu separate**)
He also highlighted dangers of deep fake news and misinformation, acknowledging that disinformation campaigns can destabilize economies and influence public sentiment. He reiterated the state's commitment to strengthening its digital infrastructure and ensuring robust cyber governance. Earlier, IT Minister D Sridhar Babu the State police prevented 380 crore rupees cyber frauds and recovered 180 crore rupees from them in the last one year. He further said technology is the dual-edged weapon, with unparalleled convenience and grave cybersecurity risks. **(Soundbyte-Sridhar Babu)** During the SHIELD 2025, the chief minister has formally launched a Cyber Fusion Centre aimed at strengthening Digital Security. The conclave also featured various cybersecurity exhibitors showcasing cutting-edge solutions. State DGP Dr Jitender, Telangana Cyber Security Bureau Director General Shikha Goel are among other senior officials also spoke. MSL 20

**STRIKE:** Members of South Central Railway Mazdoor Union observed a day-long hunger strike in support of their long-demands including pending promotion and payment of risk allowance to the staff in front of Rail Nilayam in Secunderabad. Holding banners and flags, the employees raised slogans demanding the Central government to resolve their demands. Addressing the employees, Union general secretary Ch Sankara Rao demanded the government pay risk and hardship allowance to all the open line staff apart from sanctioning grade pay structure for pointsmen category. Rao urged the government to create all new posts for new lines and new stations without matching savings. The Union later submitted a memorandum to the South Central Railway (SCR) General Manager AK Jain and requested him to resolve them at the earliest. PTC/HYD 11



**RAMZAN:** Hyderabad In-charge Minister Ponnam Prabhakar asked officials to ensure smooth arrangements for upcoming Ramzan (Eid-ul-Fitr) festival. He held a review meeting at the Dr B R Ambedkar Secretariat today to discuss preparations for the month of Ramzan beginning from March 2. GHMC Commissioner Ilambarti informed several measures being taken for cleanliness throughout the city, with dedicated sanitation teams being deployed at mosques and Eidgahs. He assured that street lights would be repaired, temporary lights would be installed, and road repairs would be completed. Special focus is being placed on Mecca Masjid, Royal Mosque, and Miralam Eidgah, with all work being executed on a priority basis. The GHMC entomology team has also been conducting fogging to

prevent mosquitoes at night. Hyderabad Metro Water Works MD Ashok Reddy mentioned special tankers deployed to meet the drinking water needs. Electricity officials announced that mobile transformers would be installed to meet the increased demand for power. Minister Ponnam Prabhakar instructed medical officials to implement special measures to ensure health and safety, according to an official statement. PN 16

**KTR:** BRS working president KT Rama Rao alleged that over 430 farmers were forced to end their lives under the Congress rule in the State. Addressing a massive gathering of farmers as part of the Rythu Maha Dharna at Amangal in Rangareddy district today, Taraka Rama Rao said though the Congress celebrated two birthdays of their leader Sonia Gandhi after coming to power, the government had failed to fulfill the 2 lakh rupees crop loan waiver promised to farmers. He said the weaver community is also under immense stress, leading to suicides while real estate sector is in turmoil, with realtors ending their lives due to financial crises.PTC/RR8

**BUSES:** State Transport Minister Ponnam Prabhakar held a review meeting on RTC bus service arrangements during Maha Shivaratri in Hyderabad today.The Minister ordered RTC authorities to run special buses to ensure devotees going to Vemulawada, Srisailam, Edupayala, Keesara and Palakurthi temples during Maha Shivaratri, do not face any difficulties. Plans were also being made to run additional buses as devotees are likely to come in larger numbers than last year.PN6



**ETALA:** BJP MP Eatala Rajender alleged that the Congress government in the state is not sincere about caste census. He demanded Chief Minister Revanth Reddy to clarify why the population of Backward Classes (BCs) has declined in the State as revealed in the recently conducted caste survey. Talking to media persons in Khammam today Rajender claimed that the BJP favour conducting caste surveys in States. It pointed out that as per the 2014 survey, the population of BCs was over 1.88 crore but the caste survey conducted by the present Congress government has put the BC population at 1.64 crore. Rajender said that Prime Minister Narendra Modi does not have the habit of making promises that cannot be implemented. The MP alleged that the real estate sector in the state collapsed after the Congress party came to power. PTC/MBBD 11

**PM - FASAL BIMA:** Pradhan Mantri Fasal Bima Yojana (PMFBY) has completed nine years today. Prime Minister Narendra Modi had launched this

scheme in 2016, which aims to provide financial support to farmers suffering crop loss and damage arising out of natural calamities. The scheme has played a crucial role in stabilizing farmer's incomes while promoting adoption of innovative agricultural practices. The Union Cabinet had approved the continuation of Pradhan Mantri Fasal Bima Yojana and Restructured Weather Based Crop Insurance Scheme till 2025-26. NSD 8

**SHABBIR:** Advisor to the State Government for SC, ST, OBC, and Minorities, Mohammed Ali Shabbir accused BJP of misleading people by alleging Congress government in the State had freshly included Muslims in OBC category through the recent Caste Survey. He said BJP was distorting facts to create communal divisions and provoke non-Muslim OBCs against Congress government. Addressing a press conference at Gandhi Bhavan today, Shabbir Ali slammed Union Ministers G Kishan Reddy, Bandi Sanjay and Rajya Sabha MP Dr K Lakshman stating that claims by them were not only factually incorrect but also hypocritical as BJP-led governments at Centre and in several States had also classified Muslim communities as OBCs. He accused BJP leaders of playing divisive politics and deliberately twisting historical facts to mislead backward classes. PN 12



**YOUTH CONFERENCE:** The National Biodiversity Youth Conference will be held in Hyderabad from 20th for three days. Telangana Biodiversity Board is organising this conference to create a platform for youth partners in biodiversity conservation. Board Secretary Kalicharan S. Khartade informed media in Hyderabad today that over 80 youth drawn from different sectors across the country will be taking part along with eminent people associated with conservation activities. (**Sound Byte**)The Hyderabad declaration will be presented to State Governor Jishnu Dev Varma at the Valedictory on 22nd of this month. MSL 8

**HEADLINES**

1. Chief Minister Revanth Reddy says cybercrime poses a significant threat to the economy and citizens.
2. BJP MP Eatala Rajender alleged that the Congress government in the State is not sincere about caste census.
3. Advisor to the State Government for Minorities Mohammed Ali Shabbir accuses BJP of misleading on Caste Survey.
4. BRS working president KT Rama Rao alleges that over 430 farmers were forced to end their lives under the Congress rule in the State.

**ORDER**
SHIELD – ETATLA – SHABBIR – RAMZAN – BUSES -

**BREAK**
PM FASAL BIMA – YOUTH CONFERENCE - KTR – STRIKE – OTHER ITEMS IF ANY...